మూడు వంతెనలు..
ప్రయాణికులకు ముప్పుతిప్పలు!



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 11 నవంబర్ 2026 పేజీలు : 8



వెలుగుమట్ట మోడల్ కాలనీలో
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి కావాలి

నవంబర్ నెలాఖరుకు మౌళిక సదుపాయాలతో పాటు అన్ని పనులు పూర్తి చేయాలి

వెలుగుమట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరపాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలోని వెలుగుమట్ల మోడల్ కాలనీలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులతో పాటు అన్ని రకాల మౌళిక వసతుల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. వెలుగుమట్ల మోడల్ కాలనీని క్షేత్రస్థాయిలో సందర్శించిన కలెక్టర్, పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వెలుగుమట్ల మోడల్ కాలనీలో మొత్తం 300 ఇళ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన నివేదిక ప్రకారం ఇప్పటికే 22 ఇళ్ల నిర్మాణాలు పూర్తిగా ముగిసి ఫినిషింగ్ దశకు చేరగా, 119 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని వివరించారు. అలాగే 59 ఇళ్లు రూఫ్ లెవల్, 98 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయని, మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయిస్తున్నామని - మిగతా 2లో

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందించాలి

-లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశం



రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తున్న యువకుడిపై కేసు నమోదు

ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రమాదకరంగా బైక్ స్టంట్లు చేస్తూ ప్రజల భద్రతకు విఘాతం కలిగిస్తున్న బానోత్ ఆనంతు (23) పై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.బైక్ స్టంట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలపేట ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఆధ్వర్యంలో ఎస్సై వరాలు శ్రీనివాస్ , ఖమ్మం అర్బన్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 250 సీసీ యూ09ఖీూ6678 నెంబర్ బైక్ నెంబర్ తో రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తున్న బానోత్ ఆనంతు ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. యువత ప్రమాదకరమైన విన్యాసాలకు దూరంగా ఉండాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇప్పటికే నిఘా విభాగంతో పాటు పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పోలీసులు సీరియస్ గా దృష్టి పట్టారని, ప్రజలను భయభ్రాంతులకు గురైయేలా బైక్ స్టంట్లు చేస్తూ పట్టుబడితే చట్టవ్యతిరేక, తీవ్రమైన చర్యగా కేసులు తప్పవని పేర్కొన్నారు.

వెలుగుమట్ల మోడల్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

అన్నారు.లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఇళ్ల నిర్మాణ స్టేజీని బట్టి ప్రతి సోమవారం నేరుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఇప్పటివరకు వివిధ దశల్లో ఉన్న 205 ఇళ్లకు సంబంధించిన పేమెంట్లు పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇళ్ల నిర్మాణ వేగాన్ని పెంచేందుకు ఇప్పటివరకు 133 మంది లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించామని తెలిపారు.కాలనీ వాసులకు అవసరమైన ఆరోగ్య, విద్యా సదుపాయాలు కల్పించడంలో భాగంగా నిర్మిస్తున్న బస్తీ దవాఖానా,ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ప్రస్తుతం కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ఈ నెలాఖరు నాటికి అన్ని పనులనూ పూర్తి చేసి, కాలనీని మోడల్‌గా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.నాణ్యతా ప్రమాణాలలో ఎలాంటి రాజీ



పడకూడదని,ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.కలెక్టర్ తనిఖీ సమయంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్,డీఈ కె.జగ్రామ్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ డీఈ నవ్యజ్యోతి,ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచంద్ర,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఎమ్మెల్యే రాగమయి

63 మందికి రూ..63 లక్షలచెక్కులు పంపిణీ

సత్తుపల్లి నవంబర్10(ప్రజా జ్యోతి) నిరుపేదలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఉందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం పట్టణ, మండలంలో 27 మందికి వివాహం చేసుకున్న వారికి రూ..27 లక్షల రూపాయల షాదీ ముబారక్, 36 మందికి రూ..36 లక్షల రూపాయల కళ్యాణ్ లక్ష్మి చెక్కులను ఆమె స్థానిక క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. మొత్తం 63 మందికి రూ.. 63 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వము అని ,ప్రతి నిరుపేద కాంగ్రెస్ హయాంలోనే లబ్ధి పొందుతున్నారని, ఈ చెక్కులు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని తెలియజేశారు. మహిళల సంక్షేమము, ఆర్థిక భరోసా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను అందరికీ వివరించారు. ఈ విధంగా నిరుపేదలకు అభివృద్ధి,సంక్షేమ



పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లగుండ్ల నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, కౌన్సిలర్లు,మండల నాయకులు,కాంగ్రెస్ అభిమానులు, లబ్ధిదారులు ఉన్నారు.


తృటిలో తప్పిన పెను ప్రమాదం...!

స్లాబ్ పెచ్చులు ఊడి పడ్డ వైనం.


రెప్ప పాటులో తప్పించుకున్న వృద్ధురాలు, చిన్నారులు.



నేలకొండపల్లి, నవంబర్ 10 ప్రజా జ్యోతి: తృటిలో పెను ప్రమాదం తప్పింది... ప్రమాదవశాత్తు స్లాబ్ పెచ్చులు ఊడి పడ్డాయి. రెప్పపాటులో పక్కన పడటంతో పరుగులు తీశారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన పాల్తీయ సక్కుబాయి (55) అనే వృద్ధురాలు తన మనవరాళ్లతో శిధిలావస్థలో ఉన్న నివాసంలో



ఉంటున్నారు. కాగా వృద్ధురాలికి కంటి చూపు తక్కువగా ఉంది. మంగళవారం ఇంటి స్లాబ్ ఒక్కసారిగా పెచ్చులు ఊడిపడ్డాయి. అదే సమయంలో సక్కుబాయి తో పాటు తన మనవరాళ్లు జ్యోశిక (9), హేమ శ్రీ (6) లు ఇంట్లోనే ఉన్నారు. రెప్పపాటులో స్లాబ్ పెచ్చులు



పడటంతో భయంతో బయటకు పరుగులు తీశారు. చిన్నారులను తల్లి వదిలివెళ్లటంతో అమ్మమ్మ ఆలనా, పాలన చూసుకుంటుంది. వృద్ధురాలికి ఏ అండలేక.. అవస్థలు పడుతూ చిన్నారులను పోషించుకుంటుంది. వృద్ధురాలికి ఇంటిని నిర్మించి ఇవ్వటంతో పాటు,

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని నిర్మాణ రంగంలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని నిర్మాణ రంగంలో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టీవోజీవీ) ఆధ్వర్యంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగ వివరాల ప్రకారం జనరల్ హెల్పర్స్‌కు నెలకు ఏ ఈ డి 1,050 (సుమారు రూ. 27,080) వేతనం ఉండగా, వీరికి ఎలాంటి నైపుణ్య పరీక్ష ఉండదని అన్నారు. షట్టరింగ్ కార్పెంటర్స్, స్టీల్ ఫిక్టర్స్, మేసన్స్ ఉద్యోగాలకు నెలకు రూజుణ 1,350 (సుమారు రూ. 34,830) వేతనం లభిస్తుం దన్నారు. పని నిబంధనల ప్రకారం అదనపు బోనస్ కూడా ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ ఉద్యోగాలకు వయోపరిమితి 22 నుండి 42 సంవత్సరాల వరకు ఉండగా, 2 సంవత్సరాల ఒప్పంద కాల పరిమితి ఉంటుందని తెలిపారు. కంపెనీ ఉచిత విమాన టికెట్, ఉచిత వసతి, రోజుకు 3 పూటల ఉచిత భోజనం, ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు 08035524946 నంబర్‌కు మిస్ కాల్ ఇవ్వడం ద్వారా గానీ, మరిన్ని వివరాల కోసం కార్యాలయ ఫోన్ నంబర్ 040-23342040 లో సంప్రదించవచ్చని లేదా www.tomcom.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని అన్నారు. జిల్లా ఉపాధి కల్పనా శాఖ కార్యాలయం (రూం నెం. 18, మొదటి అంతస్తు, కలెక్టరేట్, వెంకటాయపాలెం, ఖమ్మం) లేదా de.khammam@gmail.com ఈ-మెయిల్ ద్వారా సంప్రదించి కూడా వివరాలు పొందవచ్చని జిల్లా ఉపాధి అధికారిణి తెలిపారు.జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యన్. మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 6 గురు ఎస్.బి. ఐ.టి విద్యార్థుల ఎంపిక



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ఎస్. బి. ఐ. టి ఇంజనీరింగ్ కళాశాల ఏం. బి.ఏ. ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఆరుగురు ప్రాంగణ నియామకాల లో ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో కీర్తన ఫిన్ సర్వ్ వివిధ హోదాలలో ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు.బంగారం పై రుణాలు, గృహ నిర్మాణ రుణాలు, ఆస్తిపై రుణాలు వంటి సేవలు అందించే కీర్తన ఫిన్ సర్వ్ లో తమ విద్యార్థులు ఎంపికవడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా జి.ధాత్రి హర్షం వ్యక్తం చేశారు. 4.5 కోట్ల టర్నోవర్ తో, 450 కు పైగా శాఖలు కలిగిన సంస్థ లో తమ విద్యార్థులు ఎంపికవడం తమకు గర్వకారణం అని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీచైతన్య తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ కేవలం సాఫ్ట్వేర్ ఉద్యోగాలే కాకుండా ఇటువంటి బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ రంగాలలో అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకో వాలని సూచించారు.ఈ సందర్భంగ ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్, ఏ. వి. వి. శివ ప్రసాద్, గంధం శ్రీనివాస్,ఎం. బి. ఏ విభాగపు అధిపతి డా పి.రామకృష్ణ, టి. పి. ఓ డా ఎన్.సవిత, డా జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్.ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు.

కారేపల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి: కారేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధ్యతలు స్వీకరించిన వి. రమేష్ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో పలువురు ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల శాంతి భద్రతలవిషయం లో అధికారులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎల్లప్పుడూ సహాయాసహకారాలు అందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమం లో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్,



పార్టీ నాయకులు గుగులోత్ భీముడు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బోళ్ల రమేష్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్,, పార్టీ మండల సమన్వయ కర్త వాంకుడోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల మంజూరుపై హర్షం

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 4.29 లక్షల మందికి పింఛన్ల మంజూరు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లను మంజూరు చేయడంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ఆరు గ్యారంటీలలో భాగంగా వికలాంగులు, ఒంటరి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా 4.29 లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వం ధనిక తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని, ప్రభుత్వ ఉద్యోగులకు 7వ, 10వ తేదీల్లో జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేదని ఆయన గుర్తుచేశారు. ఆ పరిస్థితిని అధిగమించి, 2024 జనవరి 1 నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీనే జీతాలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 5వ తేదీన, సంక్షేమ ఉద్యోగులకు 10వ తేదీన జీతాలు ఇస్తూ,కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఈ 34 నెలల్లో రూ. 2 లక్షల కోట్లకు పైగా చెల్లించి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.బడుగు,బలహీన,అన్ని వర్గాల ప్రజాక్షేమాన్ని కోరే కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రపంచ వ్యాధినిరోధక టీకాల దినోత్సవం



మంగళవారం న ప్రపంచ వ్యాధినిరోధక టీకాల అవగాహన దినోత్సవం సందర్భంగా జి. జి. హెచ్ సూపరిండెంట్ డాక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకాలు, గర్భిణీ పరీక్షలకు హాజరైన మహిళలకు జిల్లా వాక్సిన్ మేనేజర్ సి. హెచ్. రమణ టీకాల ప్రాముఖ్యతను వివరించటం జరిగింది.ముఖ్యంగా టీకాల ద్వారా మాతృ మరియు శిశు మరణాల రేటు, వ్యాధి తీవ్రత (మోరబీడీటీ మోరటాలిటీ),తగ్గించవచ్చని, ఆరోగ్య కరమైన సమాజం ఏర్పాటుకు దొహదపడతాయని, పెద్దలకు టి. డి వాక్సిన్ , చిన్నారులకు బి. సి. జి, హెపటైటిస్ బి ఒ. పి. వి , పి. సి. వి,ఆర్. వి. వి ఐ. పి. వి పెంట ఎం. ఆర్ జె. ఇ వాక్సిన్స్ 12 రకాల ప్రాణాన్తక వ్యాధులనుండి రక్షణకు 10 రకాల టీకాలు వేస్తున్నట్లు అదే విధంగా కౌమరదశ బాలికలకు హెచ్. పి. వి వాక్సిన్ సర్వైకల్ కాన్సర్ నివారణకు ఇస్తున్నట్ల తెలియచేయటం జరిగింది.

మూడు వంతెనలు.. ప్రయాణికులకు ముప్పుతిప్పలు!





నిర్మాణాల జాప్యంతో రహదారులపై నరకం

మహబూబాబాద్--సుబ్లేడు--పాలేరు మార్గంలో రెండు వంతెనలు.. కాకరవాయి--ఖమ్మం దారిలో మరో వంతెన అసంపూర్తి

వందలాది వాహనాల రాకపోకలకు ఆటంకం.. ప్రమాదాల అంచున ప్రయాణాలు

పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని దుస్థితి.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?

తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి నవంబర్ 10: అభివృద్ధి పనులు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి.. కానీ ఇక్కడ మాత్రం అసంపూర్తి నిర్మాణాలు ప్రజలకు కష్టాలను మిగులుస్తున్నాయి. రహదారులపై వంతెనల నిర్మాణ పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఆశించిన పురోగతి కనిపించకపోవడంతో వాహనదారుల సహనం నశిస్తోంది. తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రధాన రహదారులపై మూడు వంతెనల నిర్మాణ పనులు పూర్తికాకపోవడం ఇప్పుడు ప్రయాణికులకు పెద్ద సమస్యగా మారింది. ఒకవైపు మహబూబాబాద్ జిల్లా నుంచి సుబ్లేడు మీదుగా పాలేరు వైపు వెళ్లే ప్రధాన మార్గం.. మరోవైపు కాకరవాయి నుంచి ఖమ్మం వెళ్లే రహదారి.. ఇలా రెండు కీలక మార్గాల్లో వంతెనల నిర్మాణ జాప్యం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది.

మహబూబాబాద్ జిల్లా నుంచి సుబ్లేడు మీదుగా పాలేరు వైపు ప్రతిరోజూ వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గం అనేక గ్రామాల ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు, ఉద్యోగులకు ఎంతో కీలకమైనది. అలాంటి ప్రధాన రహదారిలో సుబ్లేడు గ్రామానికి వెళ్లే దారిలో రెండు వంతెనల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అయితే పనులు ఆశించిన వేగంతో సాగకపోవడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెనల వద్ద రహదారి సక్రమంగా లేకపోవడం, గుంతలు ఏర్పడటం, నీరు నిల్వ ఉండటంతో వాహనాల రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయి. భారీ వాహనాలు సైతం నెమ్మదిగా ముందుకు కదలాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పత్తి వంటి వ్యవసాయ ఉత్పత్తులను తరలించే వాహనాలకు ఈ మార్గంలో ప్రయాణం భారంగా మారుతోంది.

వంతెన నిర్మాణ ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో వాహనదారులు నీరు నిలిచిన ప్రాంతాల గుండా ప్రయాణించాల్సి వస్తోంది. ద్విచక్ర వాహనదారులు, చిన్న వాహనాల వారు ఎప్పుడు ప్రమాదానికి గురవుతామోననే భయంతో ముందుకు సాగుతున్నారు. రహదారిపై నీరు నిలవడం, బురద పేరుకుపోవడం, వాహనాలు వెళ్లేందుకు అనువైన మార్గం లేకపోవడం ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ ప్రాంతాల గుండా ప్రయాణించడం మరింత కష్టంగా మారే పరిస్థితి ఉంది. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తగిన ముందస్తు హెచ్చరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రత్యామ్నాయ మార్గాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

మహబూబాబాద్--సుబ్లేడు--పాలేరు మార్గంలోనే కాదు.. కాకరవాయి నుంచి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారిలోని బంధంపల్లి వద్ద కూడా ఇదే సమస్య నెలకొంది. అక్కడ నిర్మిస్తున్న వంతెన పనులు పూర్తికాకపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక ప్రాంతంలో వంతెన నిర్మాణం పూర్తికాక ప్రజలు అవస్థలు పడుతుంటే.. మరో ప్రాంతంలోనూ అదే పరిస్థితి పునరావృతమవుతోంది. కీలకమైన రహదారులపై వంతెనల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటంతో ప్రజల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అత్యవసర పనులపై వెళ్లేవారు, రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్లేవారు, నిత్యం రాకపోకలు సాగించే ఉద్యోగులు, వ్యాపారులు ఈ పరిస్థితితో ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజలకు ఉపయోగపడే కీలకమైన వంతెనల నిర్మాణ పనులు చేపట్టినప్పుడు వాటిని నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంటుంది. నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం కూడా అంతే ముఖ్యం. కానీ ఇక్కడ మూడు వంతెనల నిర్మాణాల జాప్యం ప్రయాణికులకు భారంగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పనులు ఎందుకు వేగంగా సాగడం లేదు? నిర్మాణాలకు నిర్ణయించిన గడువు ఎంత? గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి!

ప్రజల రాకపోకలకు కీలకమైన ఈ మూడు వంతెనల నిర్మాణ పనులపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించడంతో పాటు నిర్మాణ సంస్థలకు స్పష్టమైన గడువు విధించి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకు వాహనాల రాకపోకలకు అనువైన తాత్కాలిక రహదారులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అసంపూర్తి నిర్మాణాలకు ఎప్పుడు ముగింపు పలుకుతారోనని వాహనదారులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు వంతెనల పనులను త్వరితగతిన పూర్తి చేస్తారా? లేక ప్రయాణికుల కష్టాలు మరికొంత కాలం కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

రైతు సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

అఖిలభారత కిసాన్ సభల విజయవంతం కోసం విస్తృత ప్రచారం

తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు

బోనకల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు విమర్శించారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల సిపిఎం కార్యాలయంలో అఖిలభారత కిసాన్ సభల 36వ జాతీయ మహాసభల పోస్టర్, బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్ ను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొండపాటి నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, కిలారు సురేష్ మాట్లాడుతూ... ఈనెల 15వ తేదీన నల్లగొండ పట్టణంలో అఖిలభారత కిసాన్ సభ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఈ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించనున్నట్లు వారు తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ దేశవ్యాప్తంగా రైతు సమస్యలపై ఎన్నో ఉద్యమాలు నిర్వహించి విజయవంతమైందన్నారు. మహాసభల జయప్రదం కోసం బోనకల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం గ్రామ సమావేశాలు కరపత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీన సిపిఎం బోనకల్ కార్యాలయంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు



నిర్వహించనున్నట్లు, ఈ కవాతుకు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా అనేకమంది వ్యవసాయ శాస్త్రవేత్తలు మేధావులు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ మహాసభలో దేశ చరిత్రలోనే నిలిచిపోయే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొంగర వెంకటనారాయణ, బంధం శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, బూర్గుల అప్పాచారి, దూబ భద్రాచలం, బొడ్డుపల్లి కోటేశ్వరావు, సంగాపు నాగేశ్వరరావు, బోయినపల్లి వీరబాబు, కొట్టే జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రజనీకాంత్ జనపక్షం ఉద్యమం రాజకీయ వ్యాకరణ కర్త తో భేటీ అయిన మంగారావు గౌడ్

చింతకాని నవంబర్ 10ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో 70 మందిని ఎమ్మెల్యేలుగా ఏడుగురిని ఎంపీలుగా చేసిన వ్యక్తి భట్టి విక్రమార్కకి ఆనాడు పాదయాత్ర పీపుల్స్ మార్చ్ క్రియేట్ చేసిన వ్యక్తి దాన్ని ద్వారా ప్రజల్లో మంచి ఇమేజ్ తెచ్చి డిప్యూటీ సీఎం గా వన్నెతెచ్చే పదవుల్లో ఉండటానికి కారకుడైన వ్యక్తి డాక్టర్ రజనీకాంత్..యువకులు రాజకీయాల్లోకి రావాలి వారి వస్తే ప్రజాస్వామ్యానికి న్యాయం జరుగుతుందని అనేకమంది నాయకులు మనకు బోధిస్తారు మనది నమ్మి రాజకీయాల్లో తిరుగుతా ఉంటాం కానీ ప్రతి విషయంలో అణిచివేయటం ముందుకు వెళ్లకుండా చేయటం వాదుకోవడం జండాలు మోపియడం జరిగింది కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మాదిరిగానే ఉంటున్న ఎందరో రాజకీయంలో తిరిగిన నాయకులు కొందరు న్యాయం జరగక ఖర్చు పెట్టుకుని రాజకీయాల్లో తిరిగి ఎవర్ని కలవాలో తెలియక ఇక మన రాజకీయాలకు వద్దులే అని విరక్తి పుట్టేటువంటి వారు ఎందరో ఉన్నారు. మరీ ముఖ్యంగా సెకండ్ కేడర్ వీరు ఎవరితో చెప్పుకోలేని పరిస్థితి అందుకే యువతరమా మీకు రాజకీయ భవిష్యత్తును ఇవ్వటానికి జన పక్షం ఉద్యమం త్వరలో మన ఖమ్మం జిల్లా యావత్తు ప్రతి గ్రామం నుండి యువత రాజకీయాల్లోకి రావాలి ప్రతి పౌరుడు హక్కులను మనము కాపాడాలి సంపదను కాపాడాలి ప్రతి అన్యాయాన్ని ఎదిరించాలి అనే ధోరణిలో ప్రతి గ్రామం నుంచి



ఉద్యమం చేయబోతున్నాం.. మన ఏజెండా ప్రతి సామాన్యుడు లీడర్ కావాలి అదే మన ఉద్యమం త్వరలోనే కమిటీలను వేయబోతున్న రాజకీయాలకు అతిథియంగా ఈ కమిటీలు ఉండబోతున్నాయి కావున జనపక్షం ఉద్యమంలో భాగస్వాములు కండి ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళదాం...

భవిష్యత్ తరాలకు యువకులు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ప్రజాప్రతినిధులుగా ఉండే అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని మనం ఎన్నుకుందాం..

సంప్రదించండి.. అనగాని మంగారావు గౌడ్

ఆన్లైన్ చేసే సమయంలో అధికారులు జాగ్రత్తలు పాటించండి



రీ సర్వే చేసిన భూములను వెంటనే ఆన్లైన్ చేయాలి

భూముల ఆన్లైన్ పై అధికారులకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అవగాహన

బోనకల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): భూములు ఆన్లైన్ చేసే సమయంలో అధికారులు జాగ్రత్తలు పాటించి, రీ సర్వే చేసిన భూములను వెంటనే ఆన్లైన్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోనకల్ మండలంలో బ్రాహ్మణపల్లి, రామాపురం గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూముల రీ సర్వే నిర్వహించారు. రీ సర్వే చేసిన భూములను ఆన్లైన్లో ఎలా నమోదు చేయాలో మండల అధికారులకు సిబ్బందికి ఆయన దాదాపు గంట పాటు అవగాహన కల్పించారు. రీ సర్వే చేసిన భూములను ఆన్లైన్ చేసే సమయంలో అధికారులు సిబ్బంది ఎటువంటి పొరపాటులు దొరలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి వివరించారు. అనంతరం తహసిల్దార్ చల్లూరి సుధాకర్ విలేకరులతో మాట్లాడుతూ... బోనకల్ మండల వ్యాప్తంగా తొలిదశలో బ్రాహ్మణపల్లి ,రామాపురం నారాయణపురం, గోవిందపురం ఏ గ్రామాలను రీసర్వే కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బ్రాహ్మణపల్లి ,రామాపురం గ్రామాలలో భూముల రీ సర్వే నిర్వహించటం పూర్తయిందన్నారు. రీ సర్వే చేసిన భూములను ఆన్లైన్లో చేసే విధానాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి తమకు అవగాహన కల్పించారని తెలిపారు. రీ సర్వే చేసిన ప్రతి భూమిని వెంటనే ఆన్లైన్ చేయాలని ఆయన ఆదేశించినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వ రహదారులు కాలువలు ఇతర ప్రజా ప్రయోజనాల కింద భూముల కోల్పోయిన రైతుల భూములను మాత్రం రీసర్వే లో మిగిలిన భూములను మాత్రమే ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన భూములకు మరల కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రయోజనాల కింద భూములు కోల్పోకుండా ఉన్న వారికి మాత్రం యధావిధిగా ఆ పట్టాదారు పాస్ పుస్తకాలు ఉంటాయని తెలిపారు. త్వరలోనే నారాయణపురం ,గోవిందపురం ఏ గ్రామాలలో భూముల రీ సర్వే ప్రారంభిస్తామని తెలిపారు. రీ సర్వే చేసిన భూముల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచనలు సలహాలు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తమకు సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికే రీ సర్వే చేసిన భూములను ఆన్లైన్ పూర్తి చేయాలని తమను ఆయన ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ -2 జంగంగూడెం మైథిలి, మండల సర్వేయర్ ధర్మసోద్ రవి, డిప్యూటీ తహసిల్దార్ అజ్మీర లక్ష్మణ్, కంప్యూటర్ ఆపరేటర్లు షేక్ షమ్మీ, జమ్మి ప్రవీణ్ పలువురు గ్రామ పరిపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోట మైసమ్మ ఆలయ రహదారికి సీఎస్ఆర్ నిధులు మంజూరు.

వైరా ఎమ్మెల్యే చొరవతో సింగరేణి నిధులు.



కారేపల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ తల్లి ఆలయం వరకు గల ప్రధాన రహదారి కొత్త అందాలు సంతరించుకోనుంది. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ప్రత్యేక చొరవతో సింగరేణి కాలరీస్ కంపెనీ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.3కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కారేపల్లి – ఇల్లందు ప్రధాన రహదారి నుండి కోట మైసమ్మ తల్లి ఆలయం వరకు డబల్ రోడ్డు బిటి, సెంట్రల్ లైటింగ్ సిస్టంతో నిర్మించనున్నారు. దీనికి సంబంధించి మంగళవారం పంచాయతీరాజ్ శాఖ ఈఈ మహేష్ బాబు, డీఈ కరుణాకర్ రెడ్డి, మండల ఏఈ రాజశేఖర్ లు ప్రతిపాదిత రోడ్డును పరిశీలించారు. రోడ్డుకు కొలతలు వేసి హద్దులు నిర్ణయించినారు. ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఆలయ ఈవో కె. వెంకటయ్య, పగడాల మోహన్ కృష్ణ, పర్సా సాయి లలిత్ అర్చకులు శ్రీ కొత్తలంక కైలాష్ శర్మ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్ తండా, పోలంపల్లి, సీతారాంపురం సర్పంచ్ లు వరలక్ష్మి రాజు, బానోత్ హీరోలాల్, హేమలత బాలాజీ, మూడు కిషోర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు

కోట మైసమ్మ ఆలయ రోడ్డు నిర్మాణానికి సింగరేణి సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులు మంజూరుకు కృషి చేసిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ కు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, కే.వెంకటయ్య లు కృతజ్ఞతలు తెలిపారు.

నాగులవంచ నుండి ఖమ్మం వెళ్తుండగా పదవ తరగతి టీసి పోగొట్టుకున్న విద్యార్థి

చింతకాని నవంబర్ 10



ప్రజాజ్యోతి : చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన షేక్ సైదులు ం/శీ ఉద్దండు నాగులవంచలో నివాసం ఉంటున్నారు 05-10-2026న నాగులవంచ నుండి ఖమ్మం ఆటోలో జిల్లా కోర్ట్ దగ్గర నోటరీ చేయించుకోవడానికి వెళుతుండగా చేతిలో ఉన్న సర్టిఫికెట్ల కవర్ లో నుంచి ఒజ, ఆధార్ చెయ్యి జారి పోవడం జరిగింది. ఎవరికైనా దొరికిన వాళ్ళు కుటుంబ సభ్యులకు ఈ క్రింద ఉన్న ఫోన్ నెంబర్ కు 7993893430 సమాచారం తెలుపగలరని,విద్యార్థి భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని తెలిసినవాళ్లు సమాచారం ఇవ్వగలరని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు.

కారేపల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి : సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో మంగళవారం ఉదయం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు గాయాల పాలైనారు .స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని గాదెపాడు గ్రామానికి చెందిన మొక్కపాటి రాంప్రసాద్ తన ద్విచక్ర వాహనంపై ఖమ్మం నుండి వస్తుండగా, గిద్దవారిగూడెంకు చెందిన మైనర్లు అయిన ఇరువురు యువకులు కన్నెబోయిన గణేష్,గోసి విజయ్ లు అతివేగంగా ఖమ్మం వెళుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టారు.దీంతో గాదె పాడు గ్రామానికి చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారులైన ఇరువురు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాల ముందు భాగాలు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి.కాగా ఎలాంటి లైసెన్స్ లేకుండా వాహనంతో వచ్చి ఢీ కొట్టిన యువకులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత గాదేపాడు గ్రామానికి చెందిన వ్యక్తిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.



వి.డి.ఓ.స్ కాలనీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో రెండవ ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక గాంధీ చౌక్ వద్ద గల చాంబర్ ఆఫ్ కామర్స్ లో విజయవంతంగా నడుస్తున్న ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రానికి కొనసాగింపుగా, వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేందుకు ఖమ్మం పట్టణంలోని వి.డి.ఓ.స్ కాలనీలో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో మంగళవారం 2వ ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కేంద్రంలో వివిధ రకాల బియ్యం ధరలను నిర్ణయించడం జరిగిందని, బిపిటి/కెఎన్ఎమ్ రకం బియ్యం కిలో రూ. 66,ఆర్ఎన్ఆర్,తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ.74, హెచ్ఎంటి,జెఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ. 79 చొప్పున విక్రయించబడతాయని అన్నారు. మార్కెట్ కు వచ్చిన వినియోగదారులు బియ్యం కొనుగోలుకు విశేషంగా ముందుకు వచ్చారని, తమ



ప్రాంతంలోనే నాణ్యమైన బియ్యం ప్రభుత్వం నిర్ణయించిన సరసమైన ధరలకు లభించడం పట్ల ప్రజలు సంతోషం, సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.ఖమ్మం పట్టణ, పరిసర ప్రాంతాల వినియోగదారులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ వేంసూరు మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

వేంసూరు నవంబర్ 10 ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య వేంసూరు మండల శాఖ 13వ మహాసభలు శుక్రవారం నిర్వహించగా, నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా సూర్యం, పర్యవేక్షకులు గా పారుపల్లి నాగేశ్వరరావు, నిర్మలకుమారి, ఉమామహేశ్వరరెడ్డి, వి.వి. రామారావు వ్యవహరించారు. నూతన మండల శాఖ అధ్యక్షుడిగా గుత్తా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బొరోజు ఈశ్వరాచారి, ఉపాధ్య క్షులుగా శ్రీనివాసరెడ్డి, సత్యవతి, కోశాధికా రిగా ఎస్.డి. యాకూబ్ అలీ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా దీన్ దయాల్, రాఘవులు, భాస్కరరావు, రామశేషు, కిషోరి, సత్యవాణి, లెక్కల పరిశీలకుడిగా సీహెచ్. రాధాకృష్ణ, వీఓటీటీ పత్రిక సమన్వయకర్తగా ఎన్. మారేశ్వరరావు ఎన్నికయ్యారు. జిల్లా



మహాసభల ప్రతినిధులుగా రమేష్, హసీనాబేగం, వీరాంజనేయ, ప్రసన్నకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

నేను మండల స్థాయి అధికారుల సంయుక్త సమావేశం.

ఎంపీడీవో బి పద్మ.



కారేపల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి: నేడు బుధవారం మండల స్థాయి అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించబడని సింగరేణి ఎంపీడీవో బి. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులతో, సర్పంచులతో వివిధ ప్రభుత్వ శాఖల కార్యక్రమాలపై సమీక్ష సమావేశం ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించవలసి ఉన్నది.తదనుగుణంగా సదరు సమావేశము నేడు బుధవారం ఉదయం 10.30 నిమిషములకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సింగరేణి మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన నిర్వహించబడును. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు అందరూ సమయ పాలన పాటిస్తూ హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం.

అజ్మీర్ నరేష్ కుమార్.



కారేపల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల వైజాగ్ స్టీల్ ప్లాంట్ భూ నిర్వాసితుల సమస్యలపై మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయకత్వంలో గత కొన్ని రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి భూనిర్వాసితుల సమస్యలను వివరించారు. ఆయన ఆదేశాలతో మాదారం వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి ఆర్డీవో ఆదేశాలతో మంగళవారం సింగరేణి ఎమ్మార్వో వి. వెంకటేశ్వర్లునోటీసులు జారీ చేశారు.భూ నిర్వాసిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నేత నరేష్ కుమార్ నేతృత్వంలో వినతి పత్రం అందజేసిన వెంటనే తక్షణమే స్పందించిన తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,ఖమ్మం ఆర్డిఒ శ్రీనివాసరావుకి,సింగరేణి మండలం ఎమ్మార్వో వెంకటేశ్వర్లుకి భూ నిర్వాసిత కుటుంబాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు విద్యుత్ వినియోగదారుల ఫోరంను విజయవంతం చేయండి.

కారేపల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి: నేడు బుధవారం నాడు 33/11కేవీ సబ్‌స్టేషన్ చీమలపాడు నందు విద్యుత్ వినియోగదారుల ఫోరమ్, వరంగల్ వారు నిర్వహించే కార్యక్రమానికి కారేపల్లి, ఏన్కూర్ మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా సింగరేణి మండలం విద్యుత్ ఏఈలు శ్రీశైలం, వెంకన్న, తిమ్మారావుపేట ఏఈ
ఎండీ. యాసిన్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.

ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి భారత ప్రభుత్వ యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ టి. సునీల్ రెడ్డి, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ ఎన్. మాధవి, పాల్గొని ముందుగా వీరు వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సునీల్ రెడ్డి మాట్లాడుతూ దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్. మాధవి మాట్లాడుతూ యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరిచేందుకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలుస్తుందని, చెడు వ్యాసాలకు దూరంగా ఉండాలని ఒక అడుగు ముందు ఉండి బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఏ.పి.జె.అబ్దుల్ కలామ్,స్వామి వివేకానంద వారి పుస్తకాలు చదివితే మీ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని వికసిత్ భారత్ఏ2047: 2047 నాటికి భారతదేశాన్ని తీర్చిదిద్దాలంటే, యువత ఆరోగ్యంగా మరియు డ్రగ్స్ రహితంగా ఉండటం అత్యంత కీలకమని చదువు పట్ల ఆసక్తి ఉండాలని చెప్పారు. జిల్లాస్థాయి పోటీలలో ఎండి. నదియా అర్షిన్, కె. వెన్నెల, ఎండి. ఆయేషా తహుర, ఆయేషా తహురిన్, పి. లక్ష్మీ ప్రియా మొదటి ఐదు స్థానాల్లో నిలిచారు. జిల్లాస్థాయిలో మొదటి మూడు స్థానాలలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయికి ఎన్నికవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ.రమణ రావు, మేరా యువ భారత్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. రాంబాబు, ఎన్.ఎస్.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాస రావు, ఆల్ ఇండియా రేడియో ఉడిడి న్యూస్ జిల్లా కరస్పాండెంట్ బి.రమేష్,తెలుగు ప్రొఫెసర్ డా.,,ఎస్.స్పందన,అజయ్ కుమార్, మై భారత్ అకౌంట్స్ అధికారి కే.భానుచందర్, ఎన్నెవి భార్గవి,శిరీష, సుమయ్య, రాగసుధ పాల్గొన్నారు.

కందుకూరు ప్రభుత్వ కాలేజీలోఎమ్ ఎస్ ఎఫ్ కమిటీ



వేంసూరు నవంబర్ 10 ప్రజాజ్యోతి వేంసూరు మండలం కందుకూరు గ్రామం బండి సోమకాంతమ్మ గారి కాలేజీలో ఎమ్ ఎస్ ఎఫ్ కమిటీ ఎన్నిక చేయడం జరిగినది ఎమ్ ఎస్ ఎఫ్ కమిటీ అధ్యక్షులుగా కోటమర్తి పవన్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గొల్లమందల ముత్తారావు మాదిగ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్ ఎస్ ఎఫ్ కో ఇన్చార్జ్ కోట ప్రసాద్ మాదిగ జిల్లా నాయకులు కిన్నెర రత్నకుమార్ మాదిగ కనకపూడి రవి మాదిగ వేంసూరు మండల ఇంచార్జ్ కోటమర్తి బాలస్వామి మాదిగ వేంసూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కంభంపాటి వేణు మాదగ అధికార ప్రతినిధి కంచర్ల కొండలరావు మాదిగ మరికొందరు నాయకులు తదితరులు పాల్గొన్నారు

చెరుకు క్రషింగ్‌కు కాకతీయ షుగర్ సన్నద్ధ



కల్లూరు, నవంబర్ 10 : ప్రజా జ్యోతి కాకతీయ షుగర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షుగరు కల్లూరు డివిజన్ ఆధ్వర్యంలో చెరకు క్రషింగ్ సీజన్ ను ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రకటించింది. ప్రస్తుత క్రషింగ్ సీజన్ కు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యమైన, లాభదాయక ధర (ఎఫ్ ఆర్ పీ) టన్నుకు రూ. 3,383 కాగా ఫ్యాక్టరీ యాజమాన్యం అదనంగా రూ. 117 ప్రోత్సాహకం రైతులకు టన్ను చేరకు కు మొత్తం రూ. 3,500 చెల్లించనున్నారు. చెరుకు కోతలు రవాణాను సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు యాజమాన్యం తెలిపింది. రైతులు 2026 -27 క్రషింగ్ సీజన్ కు సహకరించి చెరుకు ను ఫ్యాక్టరీ కి సకాలంలో సరఫరా చేయాలని చెరుకు సాగు రైతులకు కాకతీయ షుగర్ అండ్ ఇండస్ట్రీ లిమిటెడ్ విజ్ఞప్తి చేశారు

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందించాలి



నేలకొండపల్లి, నవంబర్ 10 ప్రజా జ్యోతి: అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గువ్వలగూడెం గ్రామంలో 30, సింగిరెడ్డిపాలెం గ్రామంలో 48, శంకరగిరి తండా గ్రామంలో 30 వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణమై ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ దశల్లో అసంపూర్తి నిర్మాణాలతో నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను యథాస్థితిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందజేతకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో అదే స్థాయి నుంచి పూర్తి చేసుకునేందుకు అంగీకారంతో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తిగా పారదర్శకమైన విధానాన్ని అవలంబించాలని ఆయన చెప్పారు. ఇళ్ల సముదాయాల వద్ద విద్యుత్, శానిటరీ, త్రాగునీటి సరఫరా తదితర మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీవో యం.యర్రయ్య, విద్యుత్ ఏఈ పి.రవి ఎంపీఓ యం.శ్రీనివాసరావు, హౌజింగ్ డీఈ కె. జగ్రామ్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, జిపిఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్టు, రిమాండ్ కు తరలింపు

తులాలు వెండి ఆభరణాలు, 13 తులాల బరువు గల బంగారు ఆభరణాలు, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నేలకొండపల్లి నవంబర్ 10, ప్రజా జ్యోతి: చెరువుమాదారం క్రాస్ రోడ్ వద్ద మంగళవారం నేలకొండపల్లి పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో బైక్ పై వచ్చిన ఒక అగంతకుడిని పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సదరు అగంతకుడి వద్ద నుంచి 54 తులాలు వెండి ఆభరణాలు, 13 తులాల బరువు గల బంగారు ఆభరణాలు, ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి ఎస్సై

పి.శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో మంగళవారం చెరువుమాదారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను చెకింగ్ చేస్తున్నారు. అదే సమయంలో నలుపు రంగు గల టిఎస్ టీఎస్ 04

ఎఫ్బి 4484 పల్సర్ బైక్ పై చెరువుమాదారం వైపు నుండి ఒక అగంతకుడు రాగా అనుమానంతో అతడిని పోలీసులు ఆపే ప్రయత్నం చేయగా భయపడి పారిపోయేందుకు ప్రయత్నించాడు. సదరు అగంతకుడును పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న నలుపు రంగు బ్యాగులో దొంగతనం చేసేందుకు ఉపయోగించే 6 ఎంఎం లివర్, మల్టీపర్పస్ గా ఉపయోగించే ఐరన్ సుత్తి తో పాటు 54 తులాలు వెండి ఆభరణాలు, 13 తులాల బరువు గల బంగారు ఆభరణాలు, ఒక సెల్ ఫోనును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



ఆ అగంతకుడిని పోలీసులు విచారించగా నేలకొండపల్లి లో రెండు దొంగతనాలు, తిరుమలాయపాలెం నందు ఒక దొంగతనం చేసినట్లు, వాటికి సంబంధించిన వస్తువులు అని చెప్పి నేరం ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు గతంలో మధుర టౌన్ లో రెండు దొంగతనాలు, ఎన్టీఆర్ కృష్ణ జిల్లా లోని చిల్లకల్లులో ఒక దొంగతనం, డోర్నకల్ లో మరొక దొంగతనం చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. స్థానిక ఎస్సై పి.

శ్రీనివాసరెడ్డి సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు కూసుమంచి సీఐ టి.సంజీవ్ తెలిపారు. ఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డిని, ఏఎస్ఐ కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్స్ ఖాసీం హనీఫ్, బ్లూ కోర్టు పిసి శివాలాల్, పెట్రో కార్ పిసి సతీష్, శ్రీనివాసరావు లను కూసుమంచి సీఐ టి.సంజీవ్ అభినందించారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు

ప్రభుత్వ అధికారులను రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్న బాధిత కుటుంబలు

చింతకాని నవంబర్ 10ప్రజాజ్యోతి : చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసారు తెలంగాణ రాష్ట్రం ప్రజలు అంతా దీపావళి పండుగ జరుపుకుంటుంటే మా ఇంట్లో మాత్రం ఎక్కడ టపాసులు వచ్చి మా ఇంటి పూరిగుడిసేపై పడి కాలిపోతుందో అని మా కుటుంబం మొత్తం తీవ్రమైన చలిలో రాత్రి అంత నిద్రపోకుండా కాపలా కాయవలసిన దుస్థితి మేము అనుభవిస్తున్నాం అయినా సరే ఇందిరమ్మ రాజ్యంలో మాలాంటి పెద ప్రజలకు ఇంటికి 5 లక్షలు ఇస్తున్నారు అంటే మా ఇల్లు బాగుపడుతుంది అని ఎన్నో ఆశలతో ఉన్న మాకు చివరకు నిరాశ దుఃఖం తప్ప ఏమీ మిగలేదు, ఫస్ట్ ఫెస్ లో ఇల్లు వస్తుంది అని ఎన్నో ఆశలు పెట్టుకున్నా కానీ రాలేదు. సెంట్ భూమి కూడా లేని మాకు ఫస్ట్ ప్లేస్ పేరు రాలేదు అదే లిస్ట్ లో చాలా మందికి పొలం ఉన్నవారికి మరియు ఇల్లు ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగింది. కానీ సెంట్ భూమి కూడా లేని మాలాంటి





పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు. ఎప్పుడైనా అర్హులైన లేదా కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని అధికారులైన మండల తహసిల్దార్ మరియు ఎంపీడీవో, గ్రామ మరియు మండల రాజకీయ నాయకులకు మా ఆవేదన మొర పెట్టుకుంటున్నా

నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



నేలకొండపల్లి, నవంబర్ 10, నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు పరిశీలించారు. సీసీటీఎన్ఎస్ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, మాదకద్రవ్యాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే, పెండింగ్లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి పరిష్కరించాలని చెప్పారు. కేసుల దర్యాప్తు పురోగతిని నిరంతరం సమీక్షించాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై పి. శ్రీనివాసరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల కూసుమంచిలో బోటనీ ఫీల్డ్ ట్రిప్



పాలేరు ఆర్.సీ నవంబర్10 ప్రజా జ్యోతి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కూసుమంచి ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ వీరభద్రరావు అధ్యక్షతన, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు కళ్యాణి ఆధ్వర్యంలో బోటనీ ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల సమీపంలోని చెరువులు, పొలాలు మరియు సహజ పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లి వివిధ రకాల సాధారణ మొక్కలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి గుర్తింపు గురించి వివరించారు. హెర్బేరియం తయారీ నిమిత్తం వివిధ మొక్కల కొమ్మలు, ఆకులు, పుష్పాలను సేకరించే విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులకు మొక్కలపై ప్రత్యక్ష అవగాహనతో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానం లభించింది.

తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీకి ఘన నివాళులు





ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్:10 తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక పాటలను అందించిన అందెశ్రీ వారు కన్నుమూసి నేటికీ ఒక సంవత్సరం 1961 లో వరంగల్ జిల్లా ముదునూరు మండలం రేబర్తి గ్రామంలో పుట్టి గొడ్లగాచుకుంటూ సుతారి పని చేస్తూ అక్షరం రాని జ్ఞాని అక్షరాలు మొలకేసి ఎదిగిన వ్యక్తి అందెశ్రీ వీరు మలిదశ ఉద్యమంలో జన జాతరలో మన గీతం జయకేతనమయ్యగరాలి జ్ఞాన మారుత జన నినాదమై చేయగంటలు మ్రోగించాలి ఒకటే జననం ఒకటే మరణం అనే పాటతో పాటు కొమ్మ చెక్కితే బొమ్మరా కొలిసి మొక్కితే అమ్మ రా అనే పాట మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి నవ్వుల్లో నాగమల్లి నా పల్లె మరెన్నో పాటలతో పాటు జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే రాష్ట్ర గీతం అందించిన అందెశ్రీకి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు కవులు గాయకులు, రచయితలు తెలంగాణ సాంస్కృతిక సారథులు జానపద కళాకారులు జర్నలిస్టులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని వారికి ఘనమైన నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి టి ఎస్ ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాగి వెంకన్న అందె శ్రీ వర్ధంతి సభకు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులతో పాటు ఉద్యమకారులు డోకుపత్తి సుబ్బారావు దేవిరెడ్డి విజయ్ బొబ్బిలి భరత్ చంద్ర వి ఫైవ్ కె వి గాజుల రవికుమార్ అడ్వకేట్ నర్రేకాసాని నాగేశ్వరరావు కవి కృష్ణ తెలంగాణ సాంస్కృతి సారథులు పమ్మి రవి ఫైర్ రవి తెలంగాణ ఉద్యమ నాయకులు దాసరి శ్రీను సుంచు వెంకటేశ్వర్లు మరో కవి కృష్ణ అందెశ్రీ గారి గురించి స్మరించుకుంటూ మలిదశ ఉద్యమాలకు వారి పాటలు గల్లి గల్లిన పల్లె పల్లెను మారుమోగినవి తెలంగాణ రావటం కోసం వారి పాటలు చాలా అద్భుతంగా ప్రజల్లోకి వెళ్లినవి ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులను అందర్నీ స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించినారు

అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేసిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు



చింతకాని నవంబర్ 10ప్రజాజ్యోతి : చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో అంగన్ వాడి కేంద్రంను సర్పంచ్ ఆకస్మిక తనిఖీలు చేశారు.అంగన్వాడీలో జరుగుతున్న బోధన పనితీరును టీచర్ అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.రికార్డులను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యత ప్రకారం భోజనం అందించాలని కోరారు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ చెప్పారు.

400 కోట్ల క్లబ్ లో రామాయణం

హైదరాబాద్ : మైథలాజికల్ ఎపిక్ 'రామాయణ' బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. నవంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో కలెక్షన్స్ సాధించింది. మరి ఆ వివరాలు ఓసారి చూస్తే...వరల్డ్ వైడ్‌గా తొలి మూడు రోజుల్లో రూ.375.50 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఇండియావ్యాప్తంగా రూ.218.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించగా... రూ.182.70 కోట్ల నెట్ కలెక్ట్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. శనివారం ఒక్క రోజే ఇండియావ్యాప్తంగా రూ.69.80 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించింది. ఓవర్సీస్ చూస్తే దాదాపు రూ.157.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లు తెలుస్తోంది. దీపావళి ఫెస్టివల్ ఆదివారం కావడంతో వీకెండ్ నెంబర్స్ మరింత పెరగొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

వరల్డ్ వైడ్ మూడు రోజుల కలెక్షన్స్ – రూ.375.50 కోట్ల గ్రాస్
ఇండియా గ్రాస్ కలెక్షన్స్ – రూ.218.25 కోట్లు
ఇండియా నెట్ కలెక్షన్స్ – రూ.182.70 కోట్లు

ఓవర్సీస్ గ్రాస్ కలెక్షన్స్ – రూ.157.25 కోట్లుఈ మూవీకి నితీశ్ తివారీ దర్శకత్వం వహించగా... శ్రీరాముడిగా రణబీర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే, రావణుడిగా యశ్, మండోదరిగా కాజల్ అగర్వాల్, భరతుడిగా అదినాథ్ కొఠారే, శతృఘ్నుడిగా నితీశ్ శర్మ, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ నటించారు. దాదాపు రూ. 4 వేల కోట్ల బడ్జెట్‌తో నమిత్ మల్హోత్రా, కన్నడ స్టార్ యశ్ సంయుక్తంగా నిర్మించారు. 2028లో రెండో పార్ట్ రిలీజ్ కానుంది.రామాయణం కథలో డైరెక్టర్ నితీశ్ తివారీ సరికొత్త కోణాన్ని చూపించారు. రావణుడి పరిచయంతో ప్రారంభమైన స్టోరీ... లంకలో అసుర సామ్రాజ్యాన్ని అంతం చేసేందుకు ఇంద్రుడు (కునాల్ కపూర్) తన దేవతల సమాహారంతో భీకర యుద్ధం చేసి నగరాన్ని సొంతం చేసుకుని ఆ బాధ్యతను కుబేరునికి అప్పగిస్తాడు. ఈ ఓటమి తర్వాత కైకసి (శోభన) అవమాన భారంతో పెద్ద కొడుకు దశానన (యష్) దగ్గరకు వెళ్లింది. దీంతో ఘోర తపస్సు చేసిన బ్రహ్మ నుంచి వరాలు పొందిన దశానన... రావణుడిగా తిరిగి వచ్చి లంకా నగరాన్ని హస్తగతం చేసుకుంటాడు. ముల్లోకాలకు అధిపతిగా అవతరిస్తాడు. రావణుడి పాలనలో యజ్ఞ యాగాదులు ఆటంకం కలుగుతుంది. దీంతో దేవతలు నిస్తేజితులవుతారు. సృష్టి వినాశనం అవుతుందని బ్రహ్మ దగ్గరకు వెళ్తాడు దేవేంద్రుడు (కునాల్ కపూర్). అప్పుడు మానవుడిగా అవతారం దాలుస్తారు బ్రహ్మ. అయోధ్యలో దశరథుని ఇంట రాముడు (రణబీర్ కపూర్) జన్మిస్తారు.

ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!

హైదరాబాద్ : ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి చిరునామాగా ఉన్న హైదరాబాద్ నగరం ఇప్పుడు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నగరం మొత్తం మీద ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 410గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ స్థాయి కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తాజా గణాంకాల ప్రకారం.. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయిలు సురక్షిత పరిమితి అయిన 60 మైక్రోగ్రాములకు బదులుగా 278 మైక్రోగ్రాములుగా నమోదయ్యాయి. అదేవిధంగా పీఎం 10 పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా, ప్రస్తుతం 326 మైక్రోగ్రాములుగా ఉంది. ఇది సాధారణం కంటే దాదాపు మూడు నుంచి నాలుగు రెట్లు అధికం. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం పడుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఉన్నప్పటికీ, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిఫెన్స్ కాలనీలో ంఖిఎ ఏకంగా 685గా రికార్డయింది. శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ఈ ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతుండటం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది.హైదరాబాద్‌లో గాలి నాణ్యత ఇంతలా క్షీణించడానికి ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీ, అదుపులేని నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ముధూళి, పారిశ్రామిక ఉద్గారాలేనని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో నిరంతరాయంగా సాగే నిర్మాణాలు, వాహనాల రాకపోకలు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను నీటితో శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటివి వెంటనే ప్రారంభించాలని సూచిస్తున్నారు.

బైకులకు నిప్పు అంటించిన ఆకతాయిలు

హైదరాబాద్ : ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరి నగర్ కాలనీలో అర్ధరాత్రి వేళ ఆకతాయిలు సృష్టించిన భయాందోళన స్థానికులను తీవ్రగ్రాంతికి గురిచేసింది. ఇళ్ల ముందు నిలిపి ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలకు దుండగులు కావాలనే నిప్పు పెట్టి పరారయ్యారు.సిరి నగర్ కాలనీలో అర్ధరాత్రి దాటిన తర్వాత నివాసాల ముందు పార్క్ చేసి ఉన్న రెండు బైక్‌పై దుండగులు నిప్పు రాజేశారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు ఆర్పివేసే ప్రయత్నం చేసినప్పటికీ, ఒక బైక్ పూర్తిగా కాలి బూడిదవ్వగా, మరొక బైక్ పాక్షికంగా దగ్ధమైంది.ఈ ఘాతకానికి పాల్పడిన దుండగులు బైక్స్‌కు నిప్పు పెట్టి అక్కడ నుంచి పరారవుతున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. గతంలో కూడా ఇదే కాలనీలో సరిగ్గా ఇదే తరహాలో రెండు కార్లకు దుండగులు నిప్పు పెట్టిన ఘటనలు జరిగినట్లు కాలనీవాసులు వాపోతున్నారు. వరుసగా వాహనాలను లక్ష్యంగా చేసుకుని తగలబెడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ప్రకాశం జిల్లాలో కాలి బూడిదైన ప్రైవేట్ బస్సు..

డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం
కడప నుంచి విజయవాడ వెళ్తుండగా ఘటన
ముందు టైరు పేలడంతో మంటలు చెలరేగినట్లు నిర్ధారణ
ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రకాశం : జిల్లాలో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. 33 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరిం చడంతో ప్రయాణికులంతా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన వలేటివారిపాలెం మండలం చుండి సమీపంలో అర్ధరాత్రి దాటిన తర్వాత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 33 మంది ప్రయాణికులతో కడప నుంచి విజయవాడకు బయలుదేరింది.